ఫీచర్

# అంతరాలు

◆ చావా శివకోటి ◆

## సవరయ్యకు భూపరిమితి చట్టం క్రింద, గవర్నమెంటు లెక్క ప్రకారం పదెకరాలు ఎక్కువ ఉందని - నోటీసొచ్చింది.

సవరయ్యకిదేందో తోచలేదు.

ఇవ్వుడతనికి ఉన్నదే పదిహేనెకరాలు.

నోటీసు ప్రకారం ఇందులో పదిపోతే?

రోడ్డున పడాల్సిందే- అనిపించి భయ పడ్డాడు.

కానీ- మూడొందల ఎకరాలున్న- అనిఎరెడ్డి దొరకు నోటీసొచ్చిన జాడలేదు. పై ఇద్దరాడ పోరళ్లు తప్ప మగసంతు లేదు. నాకు ముగ్గురు మగపోరళ్ళు ఉంటిరి. కరణంగారికి నూటేభయ్ ఎకరంటరి' ఉండది. ఆయనకున్నదీ ఒక్క పోరడే. మరి- ఈ బాదరబందీ ఆయన్ను తగిలినట్టు లేదు గదా! మరి ఎన్నో వంతో లేని తనకిదేమిటి? అనుకున్నాడు. సంగతేందో తెల్సుకుందమని- పట్వారీ గుమస్త ఇంటికి పోయిండు సవరయ్య. ఈయన్ని జూచి- 'శిస్తు గట్ట తెచ్చినవేంది?' అన్నాడు గుమస్త. 'ఆ సంగతి మళ్ళి చూద్దంగానీ- ఈ కాగితమేందో చూడు' అన్నాడు. చూసి- మెల్లింగ నవ్వి 'సవరయ్యకు అయ్య అమ్మిందీ- మీరు మార్పిడి చేసుకున్నదీ కూడా- నీ పేరుతోనే వచ్చింది- నువ్వు పదేళ్ళ నుంచీ పదేను ఎకరాలతోనే ఉన్నవుగదా! అది చూపితే సరిపోతదిలె' అన్నాడు.

అనుమానంగా చూసిండు సవరయ్య.

'అదేం లేదులే! నేను 'తక్త' మొత్తం పట్టుకొచ్చి పని చేసి పెడతగదా!' అన్నాడు పట్వారి గుమస్తా.

అయినా కదలలేదు సవరయ్య. మనసంతా మంటపుట్టింది. 'ఇగో ఓ చిన్న సంగతి చెప్తవా? సమజవకచస్తన్న' అన్నాడు.

'అడుగు'

'మా అయ్య చాలక అమ్మిందు నా చిన్న తనంల. అది నిబద్దే. వాంళ్ళు తెల్సీ తెయక పట్ట జేయించుకోలే. అందుకని అట్టనే ఉన్నదను కుందాం. బాగనే ఉంది. మరి అనివిరెడ్డి దొరకి మూడొందలెకరం ఉండది గద! ఈ మద్దెనే ఇనూరెకరం తోట కొన్నడన్నారు. కరణందొరకి నూటాఏభై ఎకరం 'తరి' ఉండది. వాళ్ళు కొనడం తప్ప సెంటు చెలక అమ్మిన పాపాన పోలేదు. నిజమేనంటవా?'

తలూపిండు పట్వారి గుమస్తా.

'మరి ఆ పెదొరలకు నోటీసులూ గట్రా వచ్చినట్టు లేదేంది? నీ తక్తలో లెఖ తఫ్సీలుగ లేదా ఏంది?'

'ఈడి బుఱ్ఱగు పనిల పడతన్నది' అనుకొని 'సవరయ్యా! అవన్నీ మనకెందుకు- మనం మాటాడబోతే దుడకులేదు- బఱ్ఱెకు లేదు-



గుంజకొచ్చిందట గుఱక రోగం అంటారు. ఇప్పుడు మనకు ఆ వదవచ్చింది. అంతేగదా! మనం ఎట్ట బయటపడాల్నో ఆలోచన జెయ్యాల- అంతేగానీ- ఆడూ నాతరీఖనే ఉన్నడు- ఆడికిరాని జబ్బు నాకెందుకు వచ్చిం దనుకుంటె ఎట్ట! ఇది చూసెటందుకు గూడా. అంత మంచిగ అనిపించదు. ఇంతెందుకు? ఒక్క తల్లి కడుపున పుట్టిన మన సత్తెయ్య కొడుకుల్ని జూడు!

పెద్దోడు తహశలు దారయిండు.

ఒకడు గుత్తే దారయిండు.

పెద్దోనికి ఎన్ని గుళ్ళుళ్ళు దిరిగినా- పోరళ్లు కల్గలేదుగద!

గుత్తేదారుకేమో నల్గురు కల్గితిరి.

ఇక

కడగొట్టోడుండదుగదా! చిన్నతనాన చానా తెలివైనోడవుతడని మనందరం అనుకున్నం.

కాని ఏమయిండు?

పిచ్చోడి లెఖన దిరుగుతండు.

చివరికి పిల్లనిచ్చె దిక్కు లేకపోయె.

ఎవడిరాత వాడిదే.

మనకెందుకు చెప్పు మందిగోల?' అన్నాడు.

ఇదేదో అతక జెపుతున్నడు పట్వారి గుమస్త- అనిపించింది.

అయినా - పైకి అనలేదు.

'అంతేలే' అనుకుంటూ నడచిండు.

కానీ.

'ఇది- రాతకాదు- ఈళ్ళమాయే' అని నమ్మకంగ అనిపించింది.

★ ★ ★

సంఘపోళ్ళొచ్చిన్రు-

పట్వారి గుమస్తకని పిలిచి నిలబెట్టినారు.

ఎవరి పొలం ఎంత ఉందో తేల్చమన్నారు.

తేల్చి చెప్పిండు. బందూఖు చూసి.

అడ్ని అక్కడ నిలబెట్టి ఆడితోనే లెఖలు చేయించుతూ ఎక్కువున్న పొలాల్ని- పేదోళ్ళకు పంచిన్రు.

నికరంగ- పాతిక ఎకరాలుంచిన్రు- పెద్ద దొరలకి.

ఇదంత చూసిన సవరయ్య-

'ఎవరి రాతనేం జేస్తం-' అనుకున్నాడు.

కానీ-

ఈంళ్ళు చేసేదాంట్లో-మాయా- మర్మం- అనిపించలే.

●